# కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్
## కార్పొరేట్ కార్యాలయం, విజయవాడ

## తరచూ అడిగే ప్రశ్నలు - వాటి సమాధానాలు

**1. (ప్ర) మీ బ్యాంక్ సహకార బ్యాంకా?**

జ) ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, లక్ష్మీ విలాస్ బ్యాంక్, కరూర్ వైశ్యాబ్యాంక్, INGవైశ్యాబ్యాంక్ వంటి ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్ "కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్".

భారతదేశ చట్టపరిధి ప్రకారము (Companies Act 1956 క్రింద) రిజిష్టర్ కాబడినది. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాచే అనుమతి పొందిన సంస్థ. అంతేకాక రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో కొనసాగుతూ ప్రతి సంవత్సరము ఆర్థిక కార్యకలాపాలు మరియు లావాదేవీలను వారి పరిశీలనతో నియమాల ప్రకారం బ్యాంకు వ్యాపారం కొనసాగిస్తున్నది.

**2. (ప్ర) కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ (అభివృద్ధి విలువలు) రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏరకంగా గుర్తించింది?**

జ) 2008-09 ఆర్థిక వ్యాపార లావాదేవీలను **రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** పరిశీలించిన పిమ్మట వాటి విలువను, అభివృద్ధిని పరిగణలోకి తీసుకొని RBI "కోస్టల్ లోకల్ ఏరియాబ్యాంక్ లిమిటెడ్"ను బాగా పనిచేస్తున్న బ్యాంక్‌గా గుర్తించింది.

**3. (ప్ర) కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ ఎన్ని శాఖలను కలిగియున్నది?**

జ) ఆంధ్రప్రదేశ్‌లో పేరుగాంచిన గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో పదిహేను శాఖలను విస్తరింపజేసి వ్యాపార కార్యకలాపాలను సాగిస్తున్నది. ఆయా శాఖల చిరునామా మరియు టెలిఫోన్ నెంబర్లను మీకు జారీ చేయబడిన కరపత్రాలలో పొందుపర్చబడినవి. అంతేకాక 2010-11 వ సంవత్సరంలో మరికొన్ని శాఖలను ప్రారంభించేందుకు రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిని అనుమతిని కోరడమైనది.

**4. (ప్ర) మీ సంస్థ పునాది పటిష్టత ఏ విధమైనది?**

జ) సంస్థయొక్క పటిష్టత అనేది బ్యాంక్ యొక్క వ్యాపార సరళి, సేవలు ఇంకా యెన్నో అంశాలను పరిశీలించి పరిగణనలోనికి తీసుకొని మరియు ఇతర బ్యాంకులతో పోల్చి నిర్ణయించబడుతుంది.

**31.03.2010 నాటికి బ్యాంక్ యొక్క వ్యాపార సరళి**

| | | | |
|---|---|---|---|
| బ్యాంక్ యొక్క మొత్తం వ్యాపారం | రూ.184.70 | నిరర్థక బాకీలు | రూ.7.65 లక్షలు |
| డిపాజిట్లు | రూ.100.96 | నికర లాభం | రూ.2.73 కోట్లు |
| ఋణాలు | రూ. 83.74 | బ్యాంక్‌యొక్కనికరవిలువ | రూ.18.78 కోట్లు |
| ఖాతాదారుల సంఖ్య | 158202 | | |

| | |
|---|---|
| ఆర్.బి.ఐ. మరియు గవర్నమెంటు వారి వద్ద బ్యాంక్ యొక్క నిలవ ధనం | రూ.31.33 కోట్లు |
| ఇతర బ్యాంక్‌లలో ఉన్న మన బ్యాంక్ సొమ్ము | రూ.8.51 కోట్లు |

**5. ప్ర) డిపాజిట్ సొమ్ము మీ బ్యాంకునందు ఎలా భద్రంగా ఉంటుంది?**

జ) బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ నిర్ణయించిన పటిష్టమైన భద్రతా నియమాలు మరియు రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన నిబంధనలతో బ్యాంక్ వ్యాపార లావాదేవీలను కొనసాగించటం వలన ఖాతాదారులయొక్క డిపాజిట్ సొమ్ము అత్యంత భద్రతను కలిగి ఉంటుంది. అంతేకాక బ్యాంకు మంజూరు చేసిన ౠణములలో 56% బంగారు ఆభరణాల హామీలపైనే ఉండడం వలన, బంగారు ఆభరణాలపై మంజూరుచేసిన ఋణములు తిరిగి పొందే భద్రతను పూర్తిగా కలిగి ఉంది. మిగిలిన ఋణములు కూడా తగిన (సెక్యూరిటి) ఆస్తుల హామీపై ఇవ్వబడినది. ప్రతి డిపాజిట్ దారుని సొమ్ముకు ఒక లక్ష రూపాయల వరకు డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ (ఆర్.బి.ఐ.వారి అనుబంధ సంస్థ) వారిచే బీమా చెయ్యబడినది.

**6. ప్ర) డిపాజిట్ల పై వడ్డీరేట్లు ఎంత ఇస్తున్నారు?**

జ) ఆ వివరాలన్నీ మీకు ఇవ్వబడిన కరపత్రములో పొందుపర్చబడినవి. కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలో మా బ్యాంకు ఇస్తున్నంత వడ్డీ మరే ఇతర కమర్షియల్ బ్యాంక్ ఇవ్వడంలేదు.

**7. ప్ర) కొన్ని సహకారబ్యాంకులు డిపాజిటర్లకు అధిక వడ్డీని ఇస్తున్నాయి ఎలా?**

జ) సహకార బ్యాంకులకు కమర్షియల్ బ్యాంకులకు వ్యాపార కార్యకలాపాలనందు కొన్ని తేడాలు ఉన్నాయి. అవి ఏమిటనగా కమర్షియల్ బ్యాంకులు నిర్వహించే వ్యాపారాలు వ్యవహారాలు పూర్తిగా రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధీనంలో కొనసాగడం, ఋణాలపై తీసుకునే వడ్డి రేట్లను మార్కెట్ యొక్క ప్రభావాన్ని బట్టి అన్ని కోణాలనుండి పూర్తిగా పరిశీలించిన పిమ్మట నిర్ణయిస్తుంది. ఈ కారణాలవలన కమర్షియల్ బ్యాంకులు సహకారబ్యాంకుల కన్నా ఎక్కువ వడ్డీరేట్లను ప్రకటించలేవు.

**8. ప్ర) మీరు ఇచ్చే ఋణాలపై వడ్డీలు ఎక్కువగా ఉంటాయి ఎందుకు?**

జ) డిపాజిట్‌దారులు డిపాజిట్ చేసిన సొమ్ము విలువ మరియు కాలపరిమితి పరిధిని బట్టి వడ్డీరేట్లు ఉంటాయి. బ్యాంకు నిర్వహణకు అయ్యే ఖర్చు, మరియు ఋణగ్రస్తులు ఇచ్చు సెక్యూరిటి ఆస్తున విలువలపై కూడా ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వ రంగానికి సంబంధించిన బ్యాంకుల ద్వారా ప్రభుత్వము యొక్క నిధులను విడుదల చేయటం వలన వారి వడ్డీరేట్లు కొంచెం తక్కువగా ఉంటాయి. మా బ్యాంక్ నిర్ణయించిన స్థిర వడ్డీ రేటు (బి.పి.ఎల్.ఆర్) 13.00% కాగా, మా బ్యాంక్ పనిచేయు ప్రాంతాలలో కొన్ని ప్రైవేటు బ్యాంకులు 14% నుండి 16.25% వరకు స్థిర వడ్డీ రేట్లు నిర్ణయించాయి. ఆ రకంగా చూస్తే మా వడ్డీ రేట్లు తక్కువే.

**9. ప్ర) మీరు యే సేవలను అందిస్తున్నారు?**

జ) 1. సేవింగ్స్ ఎకౌంట్

2. రికరింగ్ డిపాజిట్లు

3. డెసిన్నియల్ కోస్టల్ డిపాజిట్ స్కీమ్

4. ఫిక్సెడ్ డిపాజిట్లు

5. కనకవర్ష డిపాజిట్లు

6. నిత్య డిపాజిట్లు

**ఋణపథకాలు-**

1. బంగారు ఆభరణములపై ఋణములు
2. వ్యవసాయ పంట ఋణములు
3. వ్యవసాయ దీర్ఘకాల ఋణములు
4. చేపల పెంపకాలపై ఋణములు
5. చిన్న పరిశ్రమలు మరియు ఇతర వ్యవస్థలకు ఋణములు
6. చిల్లర వర్తక ఋణమలు
7. వ్యక్తిగత ఋణములు
8. వస్తువినిమయ ఋణములు
9. ఫిక్సెట్ డిపాజిట్లపై ఋణములు
10.జీవిత భీమా తదితర బాండ్లపై ఋణములు
11. గిడ్డంగి రసీదులపై ఋణములు
12. స్వయం సహాయక సంఘ సభ్యులకు ఋణములు
13. గృహ నిర్మాణ ఋణములు
14. విద్యా ఋణములు మొదలగునవి

**10. ప్ర) మీ బ్యాంకు నందు పొందే సేవలకు ఛార్జీలు ఎక్కువగా ఉంటాయి ఎందుకు?**

జ) మేము నిర్వహించే కార్యకలాపాలకు అయ్యే ఖర్చులు కార్యాలయాల అద్దెలు, టెలిఫోన్ బిల్లులు, ప్రింటింగ్, స్టేషనరీ, జీత భత్యాలు ఇతరత్రా ఖర్చులు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి. కాని మేము గత పది సంవత్సరాలుగా సేవలను అందించుటకు అయ్యే ఖర్చులను పెంచలేదు. మేము అందించే సేవలకు తీసుకుంటున్న ఛార్జీలు ఇతర బ్యాంకులు తీసుకునే ఛార్జీలకంటే తక్కువే. ఈ విషయం మేం పూర్తిగా ధృవీకరించుకొని మిగతా బ్యాంకులతో బేరీజు వేసుకొని ఆ బ్యాంకుల కంటే తక్కువగా ఛార్జీలను మా సేవలకు నిర్ణయించడం జరిగింది.

**11. ప్ర) సాంఘిక సామాజిక సేవలపై మీరు ఏవిధంగా బాధ్యత తీసుకుంటారు?**

జ) బడుగు బలహీన వర్గాలకు తోడ్పాటును అందించే దిశగా రైతులకు వ్యవసాయ ఋణాలు, బలహీన వర్గాలకు మరియు మహిళల సంక్షేమానికి ఋణాలను అందిస్తున్నాము. మా బ్యాంక్‌లో సూక్ష్మ ఋణాలు (Micro Finance) మార్చి 31, 2010 వరకు సుమారుగా 13,893 మందికి ఇచ్చి ఉన్నాము. సుమారుగా 12.93 కోట్ల రూపాయలు ఋణాల రూపేణా పంపిణీ చేయడం జరిగింది. మన బ్యాంక్ ప్రత్యేకత ఏమంటే, అటువంటి సూక్ష్మ ఋణాలపై వడ్డీ సంవత్సరానికి 12.50%, అదియు తగ్గుతున్న బ్యాలెన్స్‌లపైన వసూలు చేయుచున్నాము. ఈ వడ్డీరేటు చాలా తక్కువ. ఏప్రియల్ 1వ తారీఖునుండి ఇచ్చు ఋణాలపై వడ్డీరేటు 13.00% గా ఉంటుంది.

**12. ప్ర) ఆనేలైన్‌లో నిధుల బదలాయింపు సౌకర్యం మీరు కలిగియున్నారా?**

జ) లేజర్ సాఫ్ట్ కంపెనీ వారి సాఫ్ట్‌వేర్ అనుసంధానంతో మా శాఖలన్నీ ఆన్‌లైన్ బ్యాంకింగ్ సౌకర్యాన్ని కలిగి ఉన్నాయి. అంతేకాక నిధుల బదలాయింపు సౌకర్యాన్ని యాక్సెస్ బ్యాంకు సహకారంతో, భారతదేశంలో అన్ని ప్రాంతాలకు, మరియు ఇతర దేశాలలో అన్ని ప్రాంతాలకు ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేస్తున్నాము.

**13. ప్ర) మీకు ఎ.టి.యం. సెంటర్లు ఉన్నాయా? డెబిట్ మరియు క్రెడిట్ కార్డులు ఇచ్చే సౌకర్యం కల్గి ఉన్నారా?**

జ) ఎ.టి.యం.లను ఏర్పాటు చేయుట గురించి ఆలోచన జరుగుతుంది. దీనికి మరి కొంత సమయం పడుతుంది. ఏది ఏమైనా మా శాఖలన్నింటిలోనూ ఉదయం 10 గం॥ల నుండి 2 గం॥ల వరకు, సాయంత్రం 4 గం॥లనుండి 7 గం॥ల వరకు పని వేళలను నిర్వహిస్తున్నాము. శనివారం కూడా పని గంటలను స్వల్పంగా కుదించి ఖాతాదారులకు సేవలను అందిస్తున్నాము. కనుక ఖాతాదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకో వలసిందిగా మనవి. డెబిట్, క్రెడిట్ కార్డ్స్ విడుదల చేయాలనే ఆలోచన ప్రస్తుతం లేదు.

**14. ప్ర) మీ బ్యాంకు లోని కార్యకలాపాలు, లావాదేవీలపై మీ సిబ్బంది, మేనేజ్‌మెంట్ ప్రతిభ ఎలా ఉంటుంది?**

జ) బ్యాంకు నిర్వహణ మొత్తం పూర్తి అవగాహన, అనుభవం గడించిన ఆఫీసర్స్‌తో నడుపబడుతుంది. ప్రతి శాఖలో మేనేజరు నియమితుడై ఉంటాడు. ఖాతాదారుల సేవల కొరకు వ్యాపార సమయంలో మేనేజరు గారు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. ఖాతాదారుడు ఏ శాఖలోనైనా సేవా లోపం గుర్తించినట్లయితే, లేక సంతృప్తి పడనట్లయితే, ముఖ్య కార్యాలయంలో పై అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చు. ఆయా చిరునామా మరియు వివరాలు ప్రతి శాఖలో ఉంచబడినాయి.

**15. ప్ర) మీ బ్యాంకులో ప్రస్తుతం ఉద్యోగుల సంఖ్య ఎంత?**

జ) మార్చి 31, 2010 నాటికి అన్ని శాఖలలోని మరియు ముఖ్య కార్యాలయంలోని సిబ్బంది వెరసి 119 మంది, ఇంకా సిబ్బందిని నియమించే విషయం ఆలోచిస్తున్నాము.

**16. ప్ర) మీ సంస్థ లాభాలను ఆర్జిస్తున్నదా?**

జ) అవును మా బ్యాంకు ప్రతి సంవత్సరం అంటే స్థాపించిన నాటినుండి ఇప్పటి వరకు లాభాలను గడిస్తూనే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరములో 2009-2010 లాభాలు రూ.273 లక్షలు.

**17. ప్ర) మీరు అన్ని వర్గాలవారికి ఋణాలు మంజూరు చేస్తున్నారా? రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నవారికి కూడానా?**

జ) అన్ని రకముల ఋణాలు మంజూరు చేస్తున్నాము. మా నియమ నిబంధనలకు లోబడి, మేము కోరే అన్ని పత్రాలు ధృవీకరించి, విశదీకరించి, ప్రతి ఋణ మంజూరు విషయాన్ని క్షుణ్ణంగా అందరూ కలిసి చర్చించి నిర్ణయం తీసుకున్నాక మాత్రమే ఋణము మంజూరు చేస్తాము.

**18. ప్ర) మిగతా బ్యాంకులతో పోల్చిచూస్తే, మీ బ్యాంక్ ఏ విషయంలో ప్రత్యేకత కలిగి ఉంది?**

జ) కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ డిపాజిట్లపై అధిక వడ్డీలను ఇవ్వడమే కాక, తమ ఖాతాదారులకు వ్యక్తిగత సేవలను అందిస్తున్నది. కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ పని చేస్తున్న మూడు జిల్లాలలో సమీకరిస్తున్న డిపాజిట్లు ఆ మూడు జిల్లాలలోనే అప్పుల రూపేణా అందిస్తున్నది. ఇది **మన ప్రాంతంలో మన ప్రజలకోనం** పని చేస్తున్న **మన బ్యాంకు.**

## కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

**సేవలో ప్రథమం** **నమ్మకంలో సాటిలేనిది**